క్లుప్తంగా

చలివేంద్రం ప్రారంభం


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న గోవిందరాజులు

చీపురుపల్లి: పట్టణంలోని మెయిన్‌రోడ్‌లో మానవీయ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆ సంస్థ వ్యవస్థాపకుడు బి.వి.గోవిందరాజులు మంగళవారం ప్రారంభించారు. అంధవరపు హరి తదితరులు పాల్గొన్నారు.

దేవదాయశాఖ పరిధిలోకి మానసాదేవి ఆలయం


ఆలయ ఏకసభ్య ధర్మకర్తగా ప్రమాణ స్వీకారం చేస్తున్న దేవదాయశాఖ ఇన్‌స్పెక్టర్ పి.వి.లక్ష్మి

చీపురుపల్లి: మండలంలోని రామలింగాపురం పరిసరాల్లో ఉన్నమానసాదేవి అమ్మవారి ఆలయాన్ని దేవదాయశాఖ పరిధిలోకి తీసుకువస్తున్నట్లు దేవదాయశాఖ ఉపకమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆలయ ఏకసభ్య ధర్మకర్తగా దేవదాయశాఖ ఇన్‌స్పెక్టర్ పి.వి.లక్ష్మిని నియమించగా, ఆమె మంగళవారం ప్రమాణ స్వీకారం చేశారు. దేవదాయశాఖ ఈఓ జి.శ్రీనివాస్, పిన్నింటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

దేవుపల్లిలో పోలీసుల కవాతు


కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

బొండపల్లి: త్వరలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యంలో సమస్యాత్మక గ్రామం దేవుపల్లిలో స్థానిక,కేంద్ర పోలీసులు మంగళవారం కవాతు నిర్వహించారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రజలంతా సహకరించాలని పోలీసులు కోరారు. గజపతినగరం సీఐ ఎస్.వి.ప్రభాకరరావు, ఎస్‌ఐ కె.లక్ష్మణరావు పాల్గొన్నారు.

క్రీడా పరికరాల పంపిణీ


యువతకు క్రికెట్ కిట్లు అందజేస్తున్న సాయి గురునాయుడు

జామి: మండలంలోని కుమరాం గ్రామంలో యువతకు ధీర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య కుమారుడు సాయిగురునాయుడు క్రికెట్, వాలీబాల్ కిట్లు మంగళవారం పంపిణీ చేశారు. క్రీడాకారులకు ధీర ఫౌండేషన్ తరఫున తమవంతు ప్రోత్సాహం అందిస్తున్నామని చెప్పారు. గజపతినగరం మార్కెట్ కమిటీ చైర్మన్ వేముల ముత్యాల నాయుడు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గొర్లె రవికుమార్, డీసీసీబీ డైరెక్టర్ పాండ్రంకి సంజీవి, సర్పంచ్ పిన్నంటి ఆదిలక్ష్మి, ఎంపీటీసీ కంది పద్మావతి, రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ చలుమూరి సత్యారావు, తదితరులు పాల్గొన్నారు.

విస్తృతంగా ప్రచారం చేయాలి


మాట్లాడుతున్న సాయిగురునాయుడు

బొండపల్లి: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేసిన పథకాలు, వాటి ద్వారా ప్రతీ కుటుంబానికి కలిగిన లబ్ధి, గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులపై విస్తృ తంగా ప్రచారం చేయాల్సిన బాధ్యత వలంటీర్లపై ఉందని వైఎస్సార్‌సీపీ యువనాయకుడు బొత్స సాయిగురునాయుడు అన్నారు. గొట్లాంలోని సత్య ఫంక్షన్ హాల్‌లో వలంటీర్లు, బుక్ కీపర్లతో మంగళవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఎంపీపీ చల్లా చలంనాయుడు, జెడ్పీటీసీ రాపాక సూర్య ప్రకాశరావు, సీనియర్ నాయకులు బి.వి.ప్రభూజీరాజు,జేసీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఈదుబిల్లి కృష్ణ, నాయకులు తుల సీరాం,బంగారం,రమణ,రఘు, జగదీశ్వరరావు, సతీష్ పాల్గొన్నారు.

బ్యాటరీ ట్రైసైకిల్ అందజేత


కిడ్నీరోగికి బ్యాటరీ ట్రైసైకిల్ అందజేస్తున్న ఉపాధ్యాయుడు గణేష్, తదితరులు

శృంగవరపుకోట: మండలంలో ధర్మవరం గ్రామానికి చెందిన ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు పాలవలస గణేష్ అదే గ్రామానికి చెందిన కిడ్నీ వ్యాధి గ్రస్తుడు గొర్లె నారాయణరావుకు మంగళవారం బ్యాటరీ ట్రైసైకిల్ అందజేశారు. ఉపాధ్యాయుడిని గ్రామస్తులు అభినందించారు. మాజీ సర్పంచ్ గొర్లె దేముడు, సన్యాసిరావు, గణేష్ గురుమూర్తి, సన్యాసప్పడు, తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే పరమావధి

● ఘనంగా వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం


కొత్తవలస: వైఎస్సార్‌సీపీ జెండాకు సెల్యూట్ చేస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

కొత్తవలస: పేద,బడుగు,బలహీన వర్గాల సంక్షేమం, వారి అభ్యున్నతే పరమావధిగా, సామాజిక న్యాయం చేసేందుకు, దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖరరెడ్డి ఆశయాల సాధనే లక్ష్యంగా సీఎం జగన్ మోహన్‌రెడ్డి వైఎస్సార్‌సీపీని స్థాపించారని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు తెలిపారు. మండల కేంద్రంలోని అర్ధన్నపాలెం గ్రామ సమీపంలోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ వద్ద వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం ఘ నంగా నిర్వహించారు. ముందుగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఎగురవేశారు. రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ చైర్‌పర్సన్ శోభా స్వాతిరాణి, జెడ్పీటీసీ నెక్కల శ్రీదేవి, ఎంపీపీ ఎస్.గోపమ్మ, పార్టీ మండల అధ్యక్షుడు ఒబ్బిన నాయుడు, పీఏసీఎస్ అధ్యక్షుడు గొరపల్లి శివ, వైస్ ఎంపీపీ శ్రీను, మే జర్ పంచాయతీ సర్పంచ్ మచ్చ ఎర్రయ్య రామస్వామి, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ నాయుకులు పాల్గొన్నారు.

ఇది పేదల పార్టీ


గంట్యాడ: పార్టీ జెండాను ఎగురవేస్తున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య

గంట్యాడ: వైఎస్సార్‌సీపీ పేదల కోసం పని చేసే పార్టీ అని గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. మంగళవారం వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండలంలోని గింజే రు గ్రామంలో పార్టీ జెండాను ఎగురవేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వమూ అమలు చేయనన్ని సంక్షేమ పథకాలను వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేసిందన్నారు.


గజపతినగరం రూరల్: లోగిశ గ్రామంలో పార్టీ జెండాను ఎగురవేస్తున్న నాయకులు

ఎంపీపీ పీరు బండి హైమావతి, జెడ్పీటీసీ వర్రి నరసింహమూర్తి, పార్టీ జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షుడు పీరుబండి జైహింద్‌కుమార్, ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాల నా యుడు, సర్పంచ్ రాజాన


గజపతినగరం: పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

సూరిబాబు, ఎంపీటీసీ చప్ప ఉషా, జేసీఎస్ కన్వీనర్ రామసూర్యం, వైఎ స్సార్‌సీపీ సీనియర్ నాయకులు నారాయణమూర్తిరాజు, పి.నారాయణమూర్తి, లచ్చిరెడ్డి కృష్ణ, కిలపర్తి అప్పలనాయుడు, రంభ సత్యారావు, కోడెల ముత్యాలనా యుడు పాల్గొన్నారు.

గజపతినగరంలో..

గజపతినగరం: వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. జెడ్పీటీసీ గార తవుడు, పార్టీ మండల అధ్యక్షుడు బూడి వెంకటరావు పార్టీ జెండా ను ఆవిష్కరించారు. పీఏసీఎస్ అధ్యక్షుడు కరణం ఆదినారాయణ, నాయకులు మండల సురేష్,బెల్లాన త్రినాథరావు, రేగ సురేష్, కనకల సుబ్రహ్మణ్యం, కర్రి రామునాయుడు, బోడసింగి వాసు పాల్గొన్నారు.

గజపతినగరం రూరల్: వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల నాయకులు పార్టీ జెండాను ఎగురవేశారు.

అన్నివర్గాలకూ అండగా నిలిచాం..

చీపురుపల్లిరూరల్(గరివిడి): వైఎస్సార్‌సీపీ ప్రజల కోసం ఆవిర్భవించిందని, జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పాలన సాగిస్తున్నారని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. గరివిడి వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండాను ఎగురవేసిన అనంతరం, అభిమానులు,కార్యకర్తలు, ప్రజాప్రతినిధుల సమక్షంలో కేక్ కట్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి పార్టీ స్థాపించిన రోజు నుంచి నిరంతరం ప్రజల మధ్యే ఉన్నారని, పాదయాత్ర చేసి ప్రజల కష్టాలు తెలుసుకున్నారని అన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి ఆశయాల సాధనే లక్ష్యంగా సీఎం జగన్ పాలన సాగించారని, ఎన్నికల హామీలన్నీ నెరవేర్చారని తెలిపారు.ధీర ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బొత్స సందీప్‌బాబు, జెడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు, పార్టీ గరివిడి మండల అధ్యక్షుడు కొణిశ కృష్ణంనాయుడు, చీపురుపల్లి మండల అధ్యక్షుడు ఇప్పిలి అనంతం, పార్టీ జిల్లా కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసుల నాయుడు, ఏఎంసీ మాజీ చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు, వైస్ ఎంపీపీలు జి.రామకృష్ణరాజు,


కేకు కట్ చేస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు, బొత్స సందీప్

జి.శ్రీరాములనాయుడు, పీఏసీఎస్‌ల అధ్యక్షులు లెంక శ్రీరాములు,ఎలకల అప్పలనాయుడు, జేసీఎస్ కన్వీనర్ పొన్నాడ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు


దత్తిరాజేరు: జెండా ఊపి క్రాష్ ప్రోగ్రామ్ వాహనాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ సింహాద్రి అప్పలనాయుడు


గుర్ల: క్రాష్ పోగ్రామ్ వాహనాన్ని జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎంపీపీ ప్రమీల, జెడ్పీటీసీ అప్పలనాయుడు

దత్తిరాజేరు/గుర్ల/వేపాడ: వేసవి దృష్ట్యా గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నా మని దత్తిరాజేరు, వేపాడ మండలాల ఎంపీపీలు గేదెల సింహాద్రిఅప్పలనాయుడు, సత్యవంతుడు, గుర్ల ఎంపీపీ ప్రమీల, జెడ్పీటీసీ శీర అప్పలనాయుడు అన్నారు. ఆయా మండల పరిషత్ కార్యాలయాల వద్ద మంగళవారం సమ్మర్ క్రాష్ ప్రోగ్రామ్ వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో బోర్ల మరమ్మతులు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో దత్తిరాజేరు ఎంపీడీఓ చంద్రకుమారి, వైస్ ఎంపీపీ మిత్తిరెడ్డి రమేష్, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ చిన్నారావు, గుర్ల ఎంపీడీఓ వెంకటరమణ, వైఎస్సార్‌సీపీ నాయకులు


వేపాడ: సమ్మర్ క్రాష్ ప్రోగ్రాం వాహనాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ సత్యవంతుడు

కె.వి.సూర్యనారాయణరాజు, పొట్నూరు సన్యాసినాయుడు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు జమ్ము స్వామినాయుడు, జేసీఎస్ కన్వీనర్లు బెల్లాన బంగారునాయుడు, కెంగువ మధుసూదనరావు, వేపాడ ఏఈ దేవి పాల్గొన్నారు.

భూపరిశీలన


అధికారులతో మాట్లాడుతున్న ఆర్డీఓ సాయిశ్రీ

దత్తిరాజేరు: మండలంలోని పోరలి కొండ భూమిని బొబ్బిలి ఆర్డీఓ సాయిశ్రీ మంగళవారం పరిశీలించారు. ఇద్దరు మాజీ సైనికులు సాగుభూ మి కావాలని దరఖాస్తు చేసుకోవడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఇక్కడి భూమిన పరిశీలించినట్లు ఆమె తెలిపారు. కొండపై క్వారీ నిర్వహిస్తున్నందున ఈ స్థలం మాజీ సైని కులకు ఇచ్చేందుకు అనువగా లేదని, వేరొక చోట స్థలాన్ని పరిశీలించాలని తహసీల్దార్ సుదర్శన్, మండల సర్వేయర్ తిరుపతిరావును ఆమె ఆదేశించారు. డీటీ గౌరీశంకర్, వీఆర్‌ఓ శ్రీదేవి ఆమె వెంట ఉన్నారు.

కమ్యూనిటీ వేదిక ప్రారంభం


వేదికను ప్రారంభిస్తున్న నాయకులు

చీపురుపల్లి: మండలంలోని విశ్వనాథపురం గ్రామంలో మండల పరిషత్ నిధులు రూ.6 లక్షలు, జిల్లా పరిషత్ నిధులు రూ.2 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ వేదిక(స్టేజీ)ను వైఎస్సార్‌సీపీ నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, బెల్లాన వంశీకృష్ణ మంగళవారం ప్రారంభించారు. సర్పంచ్ రఘుమండ త్రినాథ్, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు రేవల్ల సత్తిబాబు, మాజీ ఎంపీటీసీ బవిరి రవి, నాయకులు రేవల్ల తిరుపతి, సత్యం, ఈశ్వరరావు, గురునాయుడు, ప్రభాత్ పాల్గొన్నారు.

పార్టీ విజయానికి సమష్టిగా పని చేయాలి

● వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు


మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు

చీపురుపల్లిరూరల్(గరివిడి): రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయానికి బూత్ కన్వీనర్లు, బూత్ కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని ఆ పార్టీ ఉత్తరాంధ్ర రీజనల్ డి ప్యూటీ కో–ఆర్డినేటర్, పార్టీ జిల్లా అధ్యక్షుడు, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. గరివిడి వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో గరివిడి మండల బూత్ కమిటీ కన్వీనర్లు, సభ్యులు, గ్రామవలంటీర్లతో మంగళవారం సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలను ప్రతి ఒక్కరూ ప్రతిష్టా త్మకంగా తీసుకోవాలని అన్నారు. బూత్ కమిటీ కన్వీనర్లు, సభ్యులు తమ పోలింగ్‌బూత్ పరిధిలోని ఓట ర్లు స్థానికంగా ఉన్నారా లేదా, దూర ప్రాంతాల్లో ఉన్నారా అనేది చూసుకోవాలని చెప్పారు. ప్రతీ ఓటరును కలిసి ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధిని వివరించి, వారి మద్దతు కోరాలని సూచించారు. ఎన్నిక లు పూర్తయ్యే వరకు ప్రజాప్రతినిధులు, బూత్ కన్వి నర్లు గ్రామాల్లోనే ఉంటూ ప్రచారం చేయాలని కోరారు. ధీర ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బొత్స సందీప్‌బాబు, జెడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు, కొండపాలెం మేజర్ పంచాయతీ సర్పంచ్ పి.ప్రమీల, వైస్ ఎంపీపీలు జి.రామకృష్ణరాజు, జి.శ్రీరాములనాయుడు, ఏఎంసీ మాజీ చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు, పార్టీ మండల అధ్యక్షుడు కొణిశ కృష్ణంనాయుడు, పీఏసీఎస్‌ల అధ్యక్షులు ఎలకల అప్పలనాయుడు,లెంక శ్రీరాములు, పార్టీ చీపురుపల్లి మండల అధ్యక్షుడు ఇప్పిలి అనంతం, జిల్లా కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసులనాయుడు, గరివిడి నాయకులు బమ్మిడి అప్పలస్వామి, ఎంపీ టీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

ఏఎంజీ స్థలంపై విచారణ

గంట్యాడ: మండలంలోని నరవ ఏఎంజీ కాలనీలోని ప్రభుత్వ స్థలంపై అసిస్టెంట్ కలెక్టర్ బి.ఎస్.వెంకట త్రివినాగ్,డీఆర్‌ఓ అనిత మంగళవారం విచారణ చేపట్టారు. ఈ స్థలం ఆక్రమణలకు గురవుతోందని గ్రామానికి చెందిన నరవ సన్యాసిరావు అనే వ్యక్తి స్పందనలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాలతో అసిస్టెంట్ కలెక్టర్, డీఆర్‌ఓ స్థలాన్ని పరిశీలించి, కాలనీ వాసులను విచారించారు. తహసీల్దార్ పి.నీలకంటేశ్వరరెడ్డి, సర్వేయర్ పి.అప్పలస్వామి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధికి సమప్రాధాన్యం

ప్రజాసంక్షేమం, అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సమప్రాధాన్యం ఇచ్చారని గజపతినగరం,ఎస్.కోట ఎమ్మెల్యేలు బొత్స అప్పలనరసయ్య, కడుబండి శ్రీనివాసరావు అన్నారు. గజపతినగరం, ఎస్.కోట నియోజకవర్గాల్లో పలు ప్రభుత్వ భవనాలను మంగళవారం వారు ప్రారంభించారు.


కొత్తవలస: కంటకాపల్లిలో సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు

గంట్యాడ: మండలంలోని గింజేరు గ్రామంలో రెండు అంగన్‌వాడీ నూతన భవనాలను ఎమ్మెల్యే అప్పలనరసయ్య ప్రారంభించారు. ఎంపీపీ పీరుబండి హైమావతి, జెడ్పీటీసీ వర్రి నరసింహమూర్తి, వైఎస్సార్‌సీపీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పీరుబండి జైహింద్‌కుమార్, ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాల నాయుడు, ఐసీడీఎస్ పీడీ బి.శాంతకుమారి, సర్పంచ్ రాజాన సూరిబాబు, ఎంపీటీసీ చప్ప ఉషా,సీడీపీఓ దోకుల ఉమాభారతి, నాయకులు నారాయణమూర్తిరాజు, పి.నారాయణ మూర్తి, లచ్చిరెడ్డి కృష్ణ, కిలపర్తి అప్పలనాయుడు, కోడెల ముత్యాల నాయుడు, రంభ సత్యారావు పాల్గొన్నారు.

కొత్తవలస: మండలంలోని కంటకాపల్లి, వీరభద్రపురంలో సచివాలయం,రైతు భరోసా, హెల్త్ వెల్‌నెస్ కేంద్రాల నూతన భవనాలను, కాటకాపల్లి, ఉత్తరాపల్లిలో హెల్త్ వెల్‌నెస్ కేంద్రాల భవనా లను ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ప్రారంభించారు. జెడ్పీటీసీ నెక్కల శ్రీదేవి, ఎంపీపీ ఎస్.గోపమ్మ, పీఏసీఎస్ అధ్యక్షుడు గొరపల్లి శివ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఒబ్బిన నాయుడు,ఆయా గ్రామాల సర్పంచ్‌లు మదినా లక్ష్మి,బూసాల దేముడు, నాయకులు పాల్గొన్నారు.

● కొత్తవలసలో రూ.20లక్షలతో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) భవన నిర్మాణానికి పీఏసీఎస్ అధ్యక్షులు గొరపల్లి శివతో కలిసి ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు శంకుస్థాపన చేశారు.

వేపాడ: మండల కేంద్రంలో గ్రామసచివాలయం, వల్లంపూడిలో రైతుభరోసా కేంద్రం, బల్లంకిలో గ్రామ సచివాలయం, రైతుభరోసా కేంద్రం, వెల్‌నెస్ సెంటర్ భవనాలను, కుమ్మపల్లిలో రైతుభరోసా కేంద్రం, గ్రామసచివాలయ భవనం, సోంపురంలో గ్రామసచివాలయ భవనాన్ని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ప్రారంభించారు. అంతకు ముందు మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని జగనన్న లేఅవుట్లలో ఇళ్ల లబ్ధిదారులకు


గంట్యాడ: గింజేరులో అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య


వేపాడ: వేపాడలో జగనన్న లేఅవుట్‌లో ఇళ్ల లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు

ఇళ్ల రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేశారు. డీసీసీబీ చైర్మన్ చినరామునాయుడు,ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు, జెడ్పీటీసీ ఎస్.అప్పారావు ఏఎంసీ చైర్‌పర్సన్ మూకల కస్తూరి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ముమ్మలూరి జగ్గుబాబు, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు నిరుజోగి వెంకటరావు, వైఎస్సార్ సీపీ మండల ప్రధాన కార్యదర్శి ద్వారపూడిగంగునాయుడు, జేసీఎస్ కన్వీనర్ బోజంకి శ్రీను ఆయా గ్రామాల సర్పంచ్‌లు నౌడు అరుణ, మురిపిండి గంగరాజు, రుద్ర ఆంజలి, బల్లంకి వరలక్ష్మి, కనకరాజు పాల్గొన్నారు.

బూటకపు మాటలు నమ్మి మోసపోవద్దు

● అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు


వెదుళ్లవలసలో విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు

చీపురుపల్లిరూరల్(గరివిడి): ఎన్నికల సమయం కావడంతో తెలుగుదేశం, దాని మిత్రపక్ష పార్టీల వారు గ్రామాల్లోకి వచ్చి బూటకపు హామీలు ఇస్తూ, మాయ మాటలు చెబు తారని, వారిని నమ్మి మోసపోవద్దని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ప్రజలకు సూచించారు. గరివిడి మండలంలో పలు అభివృద్ధి పనులను మంగళవారం ఆయ న ప్రారంభించారు. వెదుళ్లవలసలో రూ.3.82 కోట్లతో నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రం(సబ్ స్టేషన్)ను, రూ.40లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని, ఆవగూడెం జంక్షన్‌లో జెడ్పీ నిధులు రూ.4లక్షలతో నిర్మించిన బస్‌షెల్టర్, కోనూరులో రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని, అర్తమూరులో రూ. 60 లక్షలతో నిర్మించిన సచివాలయ, రైతుభ రోసా కేంద్రం భవనాలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వెదుళ్లవలసతో పాటు పరిసర గ్రామాలకు, వ్యవసాయానికి న్యాయమైన విద్యుత్ సరఫరా చేసేందుకు విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేశామన్నారు. కోనూరు, అర్తమూరు గ్రామాల ప్రజాప్రతినిధులు, ప్రజలు, విద్యార్థుల కోరిక మేరకు కోనూరులో ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు చేయించామని, వచ్చే విద్యా సంవత్సరం నుంచి స్థానికంగా తరగతులు ప్రారంభమవుతాయని చెప్పారు. ధీర ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బొత్స సందీప్‌బాబు, వైస్ ఎంపీపీలు జి.రామకృష్ణరాజు, గుడివాడ శ్రీరాములనాయుడు, అర్తమూరు సర్పంచ్ పొన్నాడ కుమార్, ఎంపీటీసీ పతివాడ గురునాయుడు, కోనూరు సర్పంచ్ బూడి శ్రీరాములు, వెదుళ్లవలస సర్పంచ్ గుడివాడ తమ్మినాయుడు, ఏఎంసీ మాజీ చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు, పీఏసీఎస్‌ల అధ్యక్షులు లెంక శ్రీరాములు, ఎలకల అప్పలనాయుడు, ఎంపీటీసీ యల్లంటి పోలీస్‌నాయుడు పాల్గొన్నారు.

తప్పుడు ఆరోపణలు మానుకోవాలి


మాట్లాడుతున్న ఒబ్బిన నాయుడు,ఎంపీపీ, జెడ్పీటీసీ

కొత్తవలస: ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావుపై కొందరు వ్యక్తులు పనిగట్టుకొని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, అదే విషయాన్ని కొన్ని పత్రికలు, చానళ్లు ప్రచారం చేస్తున్నాయని, ఈపద్ధతి మానుకోవాలని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఒబ్బిన నాయుడు అన్నారు. అర్ధన్నపాలెం వద్ద ఉన్న ఎమ్మెల్యే కడుబండి క్యాంపు కార్యాలయంలో జెడ్పీటీసీ నెక్కల శ్రీదేవి,ఎంపీపీ ఎస్.గోపమ్మతో కలిసి మంగళవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అప్పన్నదొరపాలెం గ్రామ సమీపంలోని ధారపైడితల్లమ్మ ఆల యం అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో ఆలయాన్ని దేవదాయ ధర్మాదాయశాఖ పరిధిలోకి తీసుకువచ్చారని తెలిపారు. ఈ అంశాన్ని వక్రీకరించి అప్పన్నదొరపాలెం గిరిజనులను కొంతమంది తప్పుదోవ పట్టిస్తున్నారని, ఇది మంచి పద్ధతి కాదని అ న్నారు. రాజకీయ అవసరాల కోసం గిరిజనులను తప్పుదోవ పట్టిస్తున్నారని దుయ్యబట్టారు. ఆలయాన్ని దేవదాయ శాఖపరిధిలోకి తీసుకురావడం వల్ల గతంలో మాదిరిగా హుండీ ఆదాయం దోచుకోవడం వీలుకాదనే ఉద్దేశంతో కొంతమంది ఎమ్మెల్యేపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. కొత్తవలససర్పంచ్ ఎర్రయ్యరామస్వామి పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో ఆరోగ్యం


అంగన్‌వాడీ కార్యకర్తలతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఆర్జేడీ చిన్మయిదేవి

జామి: విధిగా పౌష్టికాహారం తీసుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చని ఆర్జేడీ చిన్మయిదేవి అన్నారు. ఐసీడీఎస్ పౌష్టికాహార వారోత్సవాల్లో భాగంగా మండలంలోని అలమండ గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అలమండ సెక్టార్ పరిధి అంగన్‌వాడీ కార్యకర్తలతో మంగళవారం అవగాహన సదుస్సు,ర్యాలీ నిర్వహించారు.ఈసందర్భంగా ఆమె మాట్లా డుతూ పౌష్టికాహారం లోపంతో బాధపడుతున్న పిల్లలను గుర్తించి వారికి పౌష్టికాహారం అందించాలని అంగన్‌వాడీ సిబ్బందికి సూచించారు. పౌష్టికాహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. బాల్యవివాహాల నిర్మూలనకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఐసీడీఎస్ పీడీ శాంతకుమారి, పీఓ బి.ఉమ, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

'మేము సిద్ధం..మాబూత్ సిద్ధం'


సిద్ధం కిట్లను అందజేస్తున్న నాయకులు

మెరకముడిదాం: మండలంలోని ఇప్పలవలస, చినబంటుపల్లి, చెల్లాపురం, గర్భాం, భైరిపురం గ్రామాల్లో 'మేముసిద్ధం...మాబూత్ సిద్ధం కార్యక్రమాన్ని మండల వైఎస్సార్‌సీపీ నాయకులు మంగళవారం నిర్వహించారు. వలంటీర్లు, బూత్ కమిటీ మెంబర్లు, గృహసారథులకు నాయకులు ఎస్.వి.రమణరాజు, తాడ్డి వేణుగోపాలరావు, కోట్ల విశ్వేశ్వరరావు, కె.ఎస్.ఆర్.కె.ప్రసాద్, బూర్లె నరేష్‌కుమార్ పలు సూచనలు చేశారు. అనంతరం సిద్ధం కిట్లు అందజేశారు. వైస్ ఎంపీపీ తలచుట్లహరిబాబు, నాయకులు కృష్ణమూర్తి, జగన్‌మోహన్‌రావు, నాగేశ్వరరావు, కృష్ణ, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పరీక్షల సామగ్రి పంపిణీ


మెరకముడిదాం కేజీబీవీలో విద్యార్థినులకు ప్లాంకలు, జామెట్రీ బాక్సులు అందజేస్తున్న అప్పారావు

చీపురుపల్లి/మెరకముడిదాం: చీపురుపల్లి, మెరకముడిదాం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో పదో తరగతి విద్యార్థినులకు ధీర ఫౌండేషన్ సమకూర్చిన పరీక్షలకు అవసరమైన విద్యా సామగ్రిని రాష్ట్ర బాలల హక్కుల కమీషన్ చైర్మన్ కేసలి అప్పారావు మంగళవారం పంపిణీ చేశారు. జామెట్రీ బాక్సులు, ప్లాంక్‌లు, పెన్నులు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ధీర ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బొత్స సందీప్ బాబు పేద పిల్లల విద్యాభివృద్ధికి సహాయం అందిస్తున్నారని చెప్పారు. చీపురుపల్లి ఎంఈఓ ఎం.బూసినాయుడు, సీఆర్పీ కంది రామకృష్ణ పాల్గొన్నారు.